నత్రజని స్థాపన -నత్రజని చక్రం

1. సూరేకారం రసాయన నామం?

జ. పొటాషియం నైట్రేట్

2. నత్రికామ్లం క్షారాలతో, క్షార ఆక్సైడ్‌లతో చర్య పొంది ఏర్పడే లవణాలు?

జ. నైట్రేట్ లవణాలు

3. మొక్కలు నత్రజనిని భూమి పొరల నుంచి ఏ రూపంలో గ్రహిస్తాయి?

జ. అమ్మోనియం సల్ఫేట్, అమ్మోనియం నైట్రేట్

4. వాతావరణంలో ఉన్న నత్రజని వాయువుని, మొక్కలకు ఉపయోగపడే నైట్రోజన్ సమ్మేళనాలుగా మార్చడాన్ని ఏమంటారు?

జ. నత్రజని స్థాపన

5. వర్షపు నీటిలో ఉన్న నత్రికామ్లంతో చర్యపొంది నైట్రేట్‌ల నిచ్చే భూమిలో ఉన్న ఆక్సైడ్‌లు?

జ. క్షార ఆక్సైడ్‌లు

6. వేరు బొడిపెలు ఉండి నత్రజని స్థాపన చేసే మొక్క?

జ. చిక్కుడు, వేరు శనగ.

7. నత్రజని స్థాపన చేసే బ్యాక్టీరియా?

జ. నైట్రిఫైయింగ్ (లేదా) రైజోబియం

8. నత్రజని లవణాలు తయారు చేయడానికి ఏ పద్ధతుల ద్వారా వాతావరణ నత్రజని వాయువుల నుంచి ఏర్పడుతుంది?

జ. మెరుపు వల్ల, సహజీవ బ్యాక్టీరియా, హేబర్ పద్ధతి

9. చనిపోయిన వృక్ష, జంతు కళేబరాలు వాటి వ్యర్థ పదార్థాలను అమ్మోనియా లవణాలుగా మార్చే బ్యాక్టీరియా?

జ. అమ్మోనిఫైయింగ్

10. అమ్మోనియా లవణాలు ఏ బ్యాక్టీరియా చేత నత్రజనిగా మారి వాతావరణంలో కలుస్తాయి?

జ. డీ నైట్రిఫైయింగ్ బ్యాక్టీరియా

11. అమ్మోనియా లవణాల్లో కొంతభాగం నైట్రోసోఫైయింగ్ బ్యాక్టీరియా చేత ఏ విధంగా మారును?

జ. నైట్రేట్‌లుగా మారును.

12. నైట్రైట్‌లను నైట్రేట్‌లుగా మార్చి భూపొరల్లో కలిసేట్టు చేసే బ్యాక్టీరియా?

జ. నైట్రిఫైయింగ్

నైట్రేట్‌ల పరీక్షలు

13. సోడియం నైట్రేట్‌ను వియోగం చెందిస్తే వెలువడే వాయువు?

జ. ఆక్సిజన్

14. లెడ్ నైట్రేట్‌ను వేడిచేస్తే వెలువడే వాయువు?

జ. నైట్రోజన్ డై ఆక్సైడ్(ఎరుపు ఊదారంగు)

15. లెడ్ నైట్రేట్‌ను వేడి చేస్తే నైట్రోజన్ డై ఆక్సైడ్ ఏర్పడే విధానం సమీకరణం?

జ. $2Pb(NO_3)_2 \rightarrow 2PbO + 4NO_2 + O_2$

16. లెడ్ ఆక్సైడ్ రంగు?

జ. పసుపు

17. నైట్రేట్‌ల ఉనికిని గుర్తించడానికి ఉపయోగించే పరీక్ష?

జ. బ్రౌన్ వలయ పరీక్ష

18. బ్రౌన్ వలయ పరీక్షలో ఏర్పడే ఊదారంగు వలయానికి కారణమైన పదార్థం?

జ. $FeSO_4NO$

19. బ్రౌన్‌వలయ పరీక్షలో ఉపయోగించే రసాయనాలు?

జ. పొటాషియం నైట్రేట్, ఫెర్రస్ సల్ఫేట్, గాఢ H_2SO_4